

డీఎస్పీలుగా మురళి, కృష్ణమోహన్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నూతన డీఎస్పీలుగా బాధ్యతలు చేపట్టిన మురళీ, కృష్ణమోహన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో జరిగిన ఆర్మ్డ్ రిజర్వు అధికారుల బదిలీల భాగంగా చిత్తూరులో ఖాళీగా ఉన్న ఏఆర్ డిఎస్‌పిల పోస్టులకు మురళి, కష్ణమోహన్ ఏఆర్ డిఎస్‌పిలుగా బాధ్యతలు స్వీకరించారు. మురళీ చిత్తూరులో హోంగార్డ్ ఆర్ఐగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై డీఎస్పీగా భాధ్యతలు చేపట్టారు. కృష్ణమోహన్ అన్నమయ్య జిల్లాలో ఏఆర్ డీఎస్పీగా పనిచేస్తూ బదిలీపై చిత్తూరు జిల్లాకు వచ్చారు. వీరిని ఏఆర్ అధికారులందరూ మర్యాద పూర్వకంగా కలిశారు. వీరిరువురు డీఎస్పీలుగా భాద్యతలు చేపట్టిన అనంతరం జిల్లా అధికారులను మర్యాదపుర్వకంగా కలిశారు.

కొనసాగుతున్న గజ దాడులు

- యానాదివాడపై ఏనుగు దాడి
- 3 పూరి గుడిసెలు ధ్వంసం
- నిత్యావసర సరుకులు నేలపాలు
- తక్షణ సాయం పంపిణీ చేసిన సర్పంచ్ వెంకటరెడ్డి

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం నంజంపేట పంచాయతీ ఊసలగడ్డ యానాదివాడ గ్రామంపై ఒంటరి ఏనుగు బుధవారం అర్ధరాత్రి దాడిచేసి మూడు గుడిసెలను ధ్వంసం చేసి గుడిసెలలోని నిత్యావసర సరుకులు బియ్యం ఇతర వంట పాత్రలను చిందరవందర చేసి తీవ్ర నష్టాన్ని కలిగించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. యానాది వాడలో 30కుటుంబాల వారు గతంలో ప్రభుత్వం సాగుభూమి పంపిణీ చేయగా వారి భూమిలోనే గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. అటవీ సమీపప్రాంతంలో యానాదివాడ ఉండడం వల్ల ఒంటరి ఏనుగు అర్ధరాత్రి గ్రామంలో సంచరించి మూడు పూరి గుడిసెలను ధ్వంసం చేసింది.



బైరెడ్డిపల్లిలో ఏనుగు నాశనం చేసిన అరటి తోట

ఆ సమయంలో ఇంటిల్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. సిద్దయ్య, రామయ్య, భూదేవి అనే ముగ్గురి గుడిసెలను ఒంటరి ఏనుగు ధ్వంసం చేశాయి. ఈసందర్భంగా సర్పంచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా యానాదులు ఇక్కడ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గతంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన సందర్భంగా రోడ్డు, విద్యుత్, సౌకర్యం గ్రామానికి అవసరం ఉందని తెలియజేయగా మంజూరు చేస్తామని తెలిపారని, ప్రస్తుతానికి రోడ్డు మంజూరైందని, విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మంత్రి దష్టికి సమస్యను తీసుకువెళ్లి వెంటనే విద్యుత్‌దీపాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అటవీశాఖ వారు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై అధికారులకు తెలియజేశారు. ఆ పై బాధితుల నుండి సమాచారాన్ని సేకరించి నష్టపరిహారం కోసం నివేదికలను సిద్ధం చేశారు. నిత్యావసర పంపిణీ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సబిత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సోమలలో ఏనుగుల ధ్వంసం చేసిన ఇళ్లు

పంట పొలాలపై గజదాడి
రూ.10 లక్షలకు పైగా రైతులకు నష్టం

బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని కడపనతం, గౌనితినేపల్లి రెవెన్యూకు సంబంధించిన పలువురి రైతుల పంటలను ఏనుగుల తొక్కి నాశనం చేశారు. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామేగౌడుకు చెందిన మూడు ఎకరాలు, తులసీకుమార్‌కు చెందిన రెండు ఎకరాల మొక్కొజొన్న, ఎం. మనికి చెందిన 30 టెంకాయ చెట్లు, ఆరిష్ బాషకు చెందిన రెండు ఎకరాల అరటి పంట, లక్ష్మీనారాయణకు చెందిన మూడు ఎకరాలు కంది పంట, వెంకటస్వామికి చెందిన కంది పంటలను తొక్కినాశనం చేశాయి. దీని వలన రూ.10లక్షల పైగా నష్టం వాటిల్లింది. గ్రామాల్లోకి ఏనుగులు రావడం ఎక్కువ్వడంతో అటవీ సమీపప్రాంత ప్రజలు భయందోళనతో బతుకుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



బాధితులకు సాయం చేస్తున్న సోమల సర్పంచ్

స్వయంగా వెళ్లి పంటనష్టం వివరాలను సేకరించాలి : కలెక్టర్

ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తుపాన్ కారణంగా దెబ్బతిన్న పంటను క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించి పంటనష్ట వివరాల అంచనాలను సిద్ధంచేయాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ తెలిపారు. గురువారం తుపాను సహాయ చర్యలు, నష్టంగణనకు సంబంధించి జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎన్.వెంకటేశ్వర్, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలసి సంబంధిత జిల్లా అధికారులతో జిల్లాకలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తుపాను కారణంగా దెబ్బతిన్న ప్రతి రైతుకు చెందిన పంటను మండల, గ్రామ స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పంట నష్ట గణన అంచనాలను సిద్ధం చేయాలని తెలిపారు. ఉద్యాన పంటలు నష్టపోయిన రైతులను ఉదారంగా ఆదుకోవాలని, అందుకు అనుగుణంగా ఆర్‌బికేలను అనుసంధానం చేసుకుని వివరాలను సేకరించాలని తెలిపారు. వర్షాల కారణంగా పశువులకు వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తచర్యగా వ్యాక్సినేషన్, డీవార్మింగ్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. జిల్లాలోని ఇరిగేషన్ ట్యాంకులు, చెరువులకు నీరు చేరుతున్నందున నీటినిల్వ సామర్థ్యాన్ని, ఆనకట్టలను నిరంతరం పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఎంపిడిఓలు, ఈఓపీఆర్డీలతో సమన్వయం చేసుకుని శానిటేషన్ పనులను పూర్తిస్థాయిలో నిర్వహించాలని డిపిఓను, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. ఆర్డిఓలు వ్యవసాయ, అనుబంధశాఖల అధికారులు, తహశీల్దార్లతో సమన్వయము చేసుకుని ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కాజ్‌వేల వద్ద నీటిప్రవాహాన్ని, పారిశుధ్య పనులను పరిశీలించాలని తెలిపారు. పునరావాస కేంద్రాలకు వచ్చిన బాధితులకు అందవలసిన ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులను అందించే ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ఇప్పటికే చాలా వరకు చెరువులు, ప్రాజెక్ట్ లు 75 శాతం నిండి ఉన్నాయని, వచ్చేవారం మరోసారి వర్షంపడే అవకాశం ఉన్నందున పట్టణాల్లో, గ్రామాల్లోని చెరువులలో నీరు బయటకు వెళ్ళే ఛానళ్ళలో అడ్డంకులను తొలగించే ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులు మండల అధికారులతో సమన్వయం చేసుకుని కాజ్‌వేలు, కుల్వర్ట్‌లు, బ్రిడ్జిల కింద నీరు పారే మార్గాలను శుభ్రం చేయాలన్నారు. అలాగే చెరువుకట్టలు తెగే ప్రమాదం ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటికి మరమ్మతులు చేయాలని ఈ విధులను ఆర్డీఓలు ఎప్పటికప్పుడు సమీక్షించుకుని పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుంగనూరు, పలమనేరు, పూతలపట్టు నియోజకవర్గాల్లో అటవీ ప్రాంతం అధికంగా ఉన్నందున నీరు అధికంగా ప్రవహించే అవకాశం ఉన్నందున రోడ్లు వద్ద గల కల్వర్టులను శుభ్రం చేయాలని తెలిపారు.



టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

జోనల్ స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి రోజా



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి ఆర్‌కె.రోజా

ప్రజాశక్తి- నగరి: జగనన్న క్రీడాసంబరాల జోనల్‌స్థాయి కబడ్డీ పోటీలను రాష్ట్రపర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల శాఖ మరియు క్రీడాశాఖ మంత్రి ఆర్‌కె.రోజా ప్రారంభించారు. నగరి ఏజేఎస్ కళ్యాణ మండపంలో జగనన్న క్రీడాసంబరాలు భాగంగా ఎనిమిది జిల్లాలకు సంబంధించిన జోనల్‌స్థాయి కబడ్డీ పోటీలను గురువారం ప్రారంభించారు. చిత్తూరు, తిరుపతి, నంద్యాల, కడప, సత్యసాయి, అనంతపురం, అన్నమయ్య, కర్నూలు జిల్లలాకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈసమావేశంలో సెట్విన్ సిఇఓ మురళీకష్ణ, నగరి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, నగరి చైర్మన్, పుత్తూరు వైస్‌చైర్మన్‌లు, కౌన్సిలర్లు, పంచాయితీ సర్పంచులు, ఎంపీటీసీలు ప్రాథమిక వ్యవసాయ బ్యాంకు చైర్మన్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శిక్షణా కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్



ప్రజాశక్తి- యాదమరి: గ్రామ పంచాయతీ కార్యదర్శి విధులపై శిక్షణ కోసం ట్రైనీ కలెక్టర్ వై.మేఘస్వరూప్ మండలంలోని ఓటివారిపల్లి గ్రామపంచాయతీలో పర్యటిస్తున్నారు. ఈ మేరకు గురువారం నుంచి 15 రోజులపాటు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శిక్షణ కోసం వచ్చారు. ట్రైనీకలెక్టర్‌కు సర్పంచ్ పత్తిపాటి భగవతి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఆల్బర్ట్ వెస్లీ, వీఆర్వో రూపేష్ కుమార్, సిబ్బంది సత్కరించి, స్వాగతం పలికారు. అనంతరం ఆయన కార్యదర్శి విధులు, సర్పంచ్ విధులు అధికారాలపై అడిగి తెలుసుకున్నారు. సచివాలయం సిబ్బంది శ్రీనివాసులు, సాయిసింహా రెడ్డి, వెంకటేష్, సుమతి పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువ లేనిది : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కొరకు అమరజీవి పొట్టిశ్రీరాములు సేవలు మరువ లేనిదని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ తెలిపారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి డిఆర్ఓ ఎన్.రాజశేఖర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి రబ్బానీబాషా, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ నరసింహులు, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

భాషాప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు కావడానికి అమరజీవి పొట్టిశ్రీరాములు చేసిన కషిని మరువలేనివని కవి, రచయిత, వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డు గ్రహీత కట్టమంచి బాలకష్ణారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా గిరింపేట రోడ్డులో ఉన్న పార్కులో గల పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కట్టమంచి బాబి, అమర్నాథ్, ప్రముఖ రచయిత్రి అరుణకుమారి, సహదేవ నాయుడు, శ్రీహరి హరి, ప్రసాద్‌రెడ్డి, శివ, జ్ఞానశేఖర్‌రెడ్డి, ప్రసాదరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం నిర్వహించారు. పట్టణంలోని ఒకటోవార్డులో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. నాయకులు ఆర్‌బిసి కుట్టి, బ్రహ్మయ్య, ఖాజాపీర్, సుబ్రహ్మణ్యం గౌడ్, మదన్, నాగరాజు, సుధాకర్, శ్రీధర్, అములు, వీరప్ప, కోటి, శ్రీనివాసులు, లోకేష్, సుబ్రహ్మణ్యం, సాధిక్ తదితరులు ఉన్నారు.



పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

ఉద్యోగాలు కోల్పోయిన హోంగార్డులకు ప్రాధాన్యత

జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి



ఉద్యోగాలు కోల్పోయిన హోంగార్డులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ


ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: హోంగార్డ్ పోస్టుల భర్తీలో నకిలీ డీఓలతో మోసపోయి ఉద్యోగం కోల్పోయిన 87మంది హోంగార్డ్స్‌కు అధికప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి తెలిపారు. 2014 నుంచి 2019 సంవత్సరాల మధ్యకాలంలో సుమారు 87మంది నకిలీ డీఓల ద్వారా హోంగార్డ్స్‌గా ఉద్యోగంలో చేరి విధులు నిర్వహిస్తున్న వారిని విధుల నుంచి తొలగించిన విషయం విధితమే. ఈ అక్రమనియామకాలపై జిల్లాఎస్పీ ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన పోలీస్ ఉన్నతాధికారులు నకిలి డీఓలు సష్టించి వారిని హోంగార్డ్స్ ఉద్యోగంలో చేర్పించిన ఏడుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి ఉద్యోగం కోల్పోయిన 87మంది హోంగార్డ్స్‌తో చిత్తూరు ఆర్మ్డ్ రిజర్వు, పెరేడ్ గ్రౌండ్స్‌లో సమావేశమయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగం కోల్పోవడం చాలాభాదాకరమైన విషయమని మీతోపాటు మీ కుటుంబం కూడా తెలియనిస్థితిలో ఉంటారని, ఇటువంటి సమయంలోనే మీరు మీ కుటుంబసభ్యులు అధైర్య పడకుండా ఉండాలని కోరారు. ఉద్యోగాల గురించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ ప్రభుత్వంతో చర్చించి ఖాళీ అయిన పోస్టులభర్తీకి నోటిఫికేషన్ త్వరలోనే విడుదల అయ్యేలా చూస్తామని, హోంగార్డ్ పోస్టుల ఎంపికలో అధిక ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్, ఎస్ఐ నియామకాలను విడుదల చేసిందని 34 ఏళ్ల లోపు వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. హోంగార్డులను వారి ఇతరత్రా సమస్యలను అడిగి తెలుసుకొని త్వరలోనే పరిష్కారం చూపుతామని జిల్లాపోలీస్ యంత్రాంగం మీకు ఏ సమయంలోనైన సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఇటువంటివి ఇకపై జరగకుండా, దళారులచేతిలో ఎవరు మోసపోకుండా తగినచర్యలు చేపడతామని, ఎవరైనా మీకు కానీ, మీకు తెలిసిన వారికి కానీ ఉద్యోగంలో చేర్పిస్తామని డబ్బులు అడిగితే వెంటనే డయల్100కు లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 94409 00005కు తెలుపవలెనని తెలియజేశారు. ఎవరైనా ఇటువంటి నేరాలకు పాల్పడితే వారిపై చట్టపరమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్పెషల్ సమ్మరిలో 30వేల దరఖాస్తులు

పిఎస్ఈలో 102 పెండింగ్‌లో ఉన్నాయి : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో 81శాతం 6బి పూర్తి అయిందని, చిత్తూరు ఎమ్మెల్సీ నియోజకవర్గాల పరిధిలో వచ్చిన అభ్యంతరాలను పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. గురువారం సాయంత్రం ముఖ్యఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6బి 81 శాతం పూర్తిఅయ్యిందని, గ్రాడ్యుయేట్లకు సంబంధించి 1914 రావడం జరిగిందని పరిశీలిస్తున్నారని, 30వేల దరఖాస్తులు రాగా 22483 పరిష్కరించడం జరిగిందన్నారు. చిత్తూరు ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి చిత్తూరు జిల్లాతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలు ఉన్నాయని ఎన్రోల్‌మెంట్ అధికారిగా డిఆర్ఓ వుంటున్నారని అన్ని క్లైములు వచ్చిన తర్వాత పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. టీచర్ల ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్‌కు సంబంధించి అభ్యంతరాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వరంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కమిటీ సమక్షంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఏవైనా ఫిర్యాదులు వేస్తే ఎన్నికల కమిషన్ దష్టికి పంపడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా ముఖ్యఎన్నికల అధికారి మాట్లాడుతూ రాండంగా వెరిఫికేషన్ చేయాలని, డూప్లికేషన్ అనుమానంగా ఉన్న వాటిని పరిశీలించాలని, ఫిజికల్ కంప్లైంట్స్ వస్తే ఎన్నికల కమిషన్‌కు పంపాలన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ పనులు వేగవంతం చేయాలన్నారు. నిర్దేశిత సమయంలో అన్నిపనులు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్లతో ముఖ్యఎన్నికల అధికారి అన్నారు.

క్షేత్రస్థాయిలో పకడ్బందీగా 'క్లాప్' :కమిషనర్



క్లాప్ కార్యక్రమం పై సమీక్షిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'క్లాప్' (క్లీన్‌ఆంధ్రప్రదేశ్) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. క్లాప్ అమలుపై గురువారం శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు పారిశుద్ధ్య పర్యావరణకార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. క్లాప్ అమలులో ప్రధానమైన యూజర్ ఛార్జీలు వసూళ్లపై వార్డుల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరాలను చెత్తరహితంగా తీర్చిదిద్దడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం క్లాప్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న విషయాన్ని క్షేత్రస్థాయిలో గహస్థులకు, వ్యాపారస్తులకు, దుకాణదారులకు వివరించాలన్నారు. ప్రత్యేకించిన ఆటోల ద్వారా ఇంటింటికి చెత్తసేకరణ కార్యక్రమాన్ని వివరించాలని, యూజర్‌ఛార్జీలు చెల్లించడం ద్వారా కలిగే లాభాలను వివరించి, అవగాహన కల్పించాలన్నారు. కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ నుంచి యూజర్‌ఛార్జీల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వారాంతానికి నిర్దేశించిన లక్ష్యం మేరకు క్లాప్‌లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకానాథం, నరసింహ, వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

తుపాన్ బాధితలకు ఆర్థిక సాయం



కార్వేటినగరంలో..

ప్రజాశక్తి- కార్వేటినగరం: మాండూస్ తుపాన్ ప్రభావంతో నిరాశ్రుయులైన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఎంపీపీ లతబాలాజీ, మండల తహసీల్దార్ అమర్నాథ్ తెలపారు. గురువారం మండల పరిధిలోని కొటార్వేడు, ఎల్ఆర్.పేట గ్రామాల్లో వరదబాధితులకు ఎంపీపీ లతబాలాజీ, ఎంపీడీఓ మోహనమురళీ చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. తహసీల్దార్ మాట్లాడుతూ తుపాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతిఇంటికి, ప్రతి సెంటు భూమిక పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం తుపాన్ వల్ల దెబ్బతిన్న ఇళ్ల పరిశీలించి వారికి రూ.3వేలు చొప్పున నగదు పంపిణీ చేశారు. ఎంపీటీసీ మురగయ్య, విజయ, శీలారాణి పాల్గొన్నారు.

పాలసముద్రం: మాండూస్ తుపాను ప్రభావం వల్ల ఇల్లు దెబ్బతిన్న కుటుంబాలకు గురువారం ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ అనురేఖ, ఎంపీటీసీ లిఖిత చేతుల మీదుగా నగదు అందించారు, సర్పంచ్ అనురాగ మాట్లాడుతూ తుపాను ప్రభావం వల్ల కురిసిన వర్షాలకు ఇళ్లగోడలు దెబ్బతిన్నందున వారిని గుర్తించి ప్రభుత్వం రూ.3200లు ఆర్థిక సహాయం అందించిందని తెలిపారు.



పాలసముద్రంలో..

వెదురుకుప్పం: మండల పరిధిలోని జక్కధన హరిజనవాడలోని ఎస్.అమ్ములు ఇళ్ళు పడిపొయింది. గురువారం ప్రభుత్వం ద్వారా తక్షణసాయంగా రూ.3200లు తహశీల్దార్ పుల్లారెడ్డి అందచేశారు. రాష్ట్ర వైసిపి సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్ రెడ్డి, నాయకులు దామోదర్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ కోమల, విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



వెదురుకుప్పంలో..


పుంగనూరు: మాండూస్ తుపాను ప్రభావంతో నష్టపోయిన కాలనీవాసులకు నిత్యావసర సరుకులను ఎంపీపీ అకిసాని భాస్కర్ రెడ్డి అందజేశారు. భీమ్‌గానిపల్లి పంచాయతీ లక్ష్మీపురం కాలనీ తుపాను ప్రభావంతో నష్టపోయిన కుటుంబాలకు గురువారం ప్రభుత్వ సహాయం అందజేశారు. తహశీల్దార్ సీతారాం, ఎంపీడీవో రాజేశ్వరి, వైఎస్ఆర్పిపి జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లబాల చంద్ర రెడ్డి యాదవ్ పాల్గొన్నారు.



పుంగనూరులో..

134 గ్రామాల్లో భూరక్ష పత్రాలు పంపిణీకి సిద్ధం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పత్రాల పంపిణీ కార్యక్రమంను త్వతగతిన పూర్తయ్యేలా మొదటిదశలో 134 గ్రామలకు సంబంధించి భూహక్కుపత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, అలాగే రెండవ విడత రీసర్వే పనులు వేగంగా నిర్వహిస్తున్నామని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ అన్నారు. సిసిఎల్ఏ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ సాయిప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ఫిబ్రవరి చివరినాటికి రెండవదశ 134 గ్రామాలకు చెందిన వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పత్రాల పంపిణీ పూర్తికావాలని ఆదేశించారు. సిసిఎల్ఏ కార్యాలయం నుంచి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం (సమగ్ర సర్వే) కార్యాచరణ, అమలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్‌లతో స్పెషల్ సిఎస్.సాయిప్రసాద్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి డీఆర్ఓ పాల్గొన్నారు. ఈసందర్భంగా సిసిఎల్ఏ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ మాట్లాడుతూ మ్యుటేషన్ కరెక్షన్, ట్రాన్సాక్షన్, కోర్టుకేసులో పురోగతి, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ శాశ్వత జగనన్న భూహక్కు భూరక్ష పత్రాల పంపిణీ కార్యక్రమంను నిర్దేశించిన గడువులోపు పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. మ్యూటేషన్స్ కోసం అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పూర్తిచేసేలా సంబంధిత అధికారులతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అలాగే క్షేత్రస్థాయిలో ఫారం- 8 జనరేట్ చేసి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటివరకు 236, గ్రామాలకు ఒఆర్ఐలు రావడం జరిగిందని, డీఆర్ఓ తెలిపారు. పూర్తిస్థాయిలో హక్కుపత్రాల పంపిణీ చేసిన గ్రామాలలో 18గ్రామాలకు హద్దురాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. ఇంకా అవసరం ఉన్న హద్దు రాళ్ళ కొరకు ఏపి ఎండిసి వారికి తగినంత ఇండెంట్‌పెట్టి తక్కువలేకుండా మెటీరియల్ అందుబాటులో ఉంచుతామనీ అన్నారు. రీసర్వే ద్వారా పంపిణీ చేసిన హక్కు పత్రాలు ఎంతో ఖచ్చితత్వంతో కూడిన యాజమాన్యపు హక్కు దవీకరణ పత్రాలని వీటిపై ఎటువంటి అపోహలు ప్రజలలో కలగకుండా అవగాహన కల్పించాలన్నారు. సర్వేకు వెళ్ళే ముందు చుట్టుప్రక్కల భూముల వారికి నోటీసులు ఇచ్చి సర్వే చేపట్టాలని సంబంధిత అధికారులతో అన్నారు. కొత్తగా రీసర్వే పనులకు నియమించిన డీటీలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మ్యూటేషన్స్ కోసం అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పూర్తిచేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డిఆర్ఓ రాజశేఖర్

ప్రజా సమస్యలు పరిష్కరించండి: ఎంపీపీ



గ్రామసచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీపీ

ప్రజాశక్తి- పుంగనూరు: గ్రామాల్లో ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు సచివాలయంలో ఉన్న సిబ్బంది పరిష్కారానికి కషిచేయాలని మండల ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి చెప్పారు. మండలంలోని భీమగానిపల్లి గ్రామపంచాయతీ సచివాలయాన్ని ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వాలంటీర్లు ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు. ఇటీవల మాండూస్ తుపాన్ ప్రభావంతో పంటనష్టం జరిగిన రైతుల వివరాలు అంచనావేసి సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. వివరాలు సేకరణలో పంట నష్టపోయిన రైతుల సమగ్రసర్వే నిర్వహించి నివేదికలు తయారు చేయాలన్నారు. సచివాలయంలో సేవలు ప్రజలకు పారదర్శకంగా అందాలని తెలిపారు. ఈసందర్భంగా సచివాలయ సిబ్బంది వాలంటీర్ల హాజరు పట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో తహసిల్దార్ సీతారాం, ఎంపీటీసీ సురేంద్ర, సర్పంచ్, సచివాలయ సిబ్బంది, గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సదుంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల ఏర్పాటు కోసం గురువారం త్రిసభ్య కమిటీ బందం పలుచోట్ల స్థలపరిశీలన చేశారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓఎస్‌డి కుమారస్వామి గ్రామ పరిధిలో ప్రభుత్వస్థలాలను, గురుకుల పాఠశాల ఆవరణాన్ని, వసతిగహాన్ని, జడ్పీ ఉన్నతపాఠశాల, తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం సియల్‌ఎస్‌ఆర్ సమావేశ మందిరంలో రాష్ట్ర వైసీపీ కార్యదర్శి పెద్దిరెడ్డి, మండలస్థాయి నాయకులు, అధికారులు సమావేశం నిర్వహించి కళాశాల ఏర్పాటు కోసం చర్చించి, స్థల ఎంపిక చేసి తుది నివేదికలను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. మంత్రి స్వస్థలమైన సదుం మండలంలో ప్రజల సౌకర్యార్థం అన్నివిధాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని ఓఎస్‌డి కుమారస్వామి అన్నారు.



స్థలపరిశీలన చేస్తున్న అధికారులు

పెరటి కోళ్లు పంపిణీ

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలో వెలుగు ఆఫీస్ దగ్గర గురువారం పెరటి కోళ్లు 100యూనిట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎపిఎం కవిత ఆధ్వర్యంలో జెడ్పీటీసీ చలంపాళ్యెం సుకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్కొక్క యూనిట్‌కు 11 కోళ్లు ఒక మెడికల్ కిట్ ఇవ్వడం జరుగుతుందని, ఒక యూనిట్ ధర రూ.3000లుకే ప్రభుత్వం ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పెరటికోళ్ళు పంపిణీని సంఘమిత్రల ద్వారా జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లారెడ్డి, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి కె.పద్మనాభరెడ్డి, నాయకులు కె.గోవిందన్, బండి ఆనంద్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, నాగరాజు, వెంకటాచలం, సిసిలు, సంఘమిత్రలు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూములను రక్షించండి

వ్యవకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబుల్ రాజు



ధర్నా చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి- పలమనేరు: నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి రక్షించి అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హంగేరి ఓబుల్ రాజు తెలిపారు. గురువారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నియోజకవర్గంలో నెలకొన్న భూసమస్యలను, పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగవరం మండలం గండ్రాజుపల్లి రెవెన్యూలో ప్రభుత్వ భూములను అనర్హులైన భూస్వాములు రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకొని క్రయవిక్రయాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకొని అర్హులైన నిరుపేదలకు భూపంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెద్దపంజాణి మండలం చలమంగళం రెవెన్యూలో కొన్నివేల ఎకరాలు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైన సంబంధిత అధికారులు చూస్తూ ఉండడం దేనికి సంకేతం అన్నారు. ఇకనైనా గంగవరం పెద్దపంజాణి మండలంలో ఉన్న భూసమస్యలను స్వయంగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు అనుభవంలో ఉన్న భూములకు హక్కుపత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ గుప్తా, వ్యవకాసం జిల్లా ఉపాధ్యక్షులు రాజగోపాల్, జిల్లాకార్యదర్శి శివకుమార్, నాయకులు బాలసుబ్రమణ్యం, వెంకటరమణ, సుబ్రమణ్యం, క్రిష్ణప్ప, పాదం సుబ్రహ్మణ్యం నాయకులు జయంతి, రాజా, గుర్రం సుబ్రహ్మణ్యం, పాకాల సుబ్రహ్మణ్యం, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ ఛైర్మన్‌గా సోమశేఖర్ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: బంగారుపాలెం వ్యవసాయమార్కెట్ చైర్మన్‌గా నారే సోమశేఖర్ గురువారం వ్యవసాయ మార్కెటింగ్ కార్యదర్శి వెంకటరమణ ఆధ్వర్యంలో బాధ్యతలు చేపట్టారు. ఏఎంసీ చైర్మన్ కార్యాలయంలో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించి పదవీబాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి రైతుసమస్యలపై స్పందిస్తామని, రైతులకు పంటకు తగ్గ ధరను నిర్ణయించి రైతులని ఆదుకుంటామన్నారు. అనంతరం ఆయనకు దుశ్యాలవులతో పలువురు సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, వైస్‌ఛైర్మన్ సర్దార్ ,ఎంపీపీ అమరావతి, వైస్‌ఎంపీపీ శిరీష్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ దత్తురెడ్డి, చిత్తూరు పలమనేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్లు రాహుల్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్ పాల్గొన్నారు.



ఏఎంసీ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న సోమశేఖర్

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే



ప్రజాశక్తి- పలమనేరు: రాజకీయాలు, పార్టీలు, మతాలు, కులాలు చూడకుండా అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. గురువారం పలమనేరు మున్సిపాలిటీకి చెందిన 3వవార్డులోని గాంధీనగర్, ఎంఎస్‌ఎస్ కాలనీ, రంగాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 480 గహాలను సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ.. పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరిస్తూ ప్రజలకు బుక్లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళలకు అండగా నిలిచారని, జగనన్న తోడు, వైఎస్సార్ ఆసరా, జగనన్న చేయూత, సున్నావడ్డీ వంటి పథకాలనుతెచ్చి మహిళల ఆర్థికాభివద్ధికి కషి చేస్తున్నారని అక్క చెల్లమ్మలు జగనన్నకి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర మురళీకష్ణ, వైస్‌చైర్మన్లు చాన్మ కమల్ బాషా, కిరణ్ కుమార్, వైసీపీ రాష్ట్రకార్యదర్శి మురళీకష్ణ, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రహల్లాద, వైసీపీ సీనియర్ నాయకులు మండి సుధా, పట్టణ కన్వీనర్ ఎస్‌కెఎస్ జాఫర్, సింగిల్ విండో చైర్మన్ రఘు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు అందరూ కృషి చేయాలి

ప్రజాశక్తి -పాలసముద్రం: మండల పరిధిలోని అన్నిగ్రామాల్లో అభివృద్ధి పనులు చేయుటకు అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ వంతు కషి చేయాలని వైస్‌ఎంపీపీ శేఖర్ యాదవ్ తెలిపారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ విద్యావతి సమీక్షంలో మండలస్థాయి అధికారులకు, ప్రజాప్రతినిధులకు అభివద్ధి పనులు చేయుటపై శిక్షణాకార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్నిగ్రామాలు అభివద్ధి చేయడానికి అధికారులు ప్రజాప్రతినిధులు ముందస్తు ప్రణాళిక చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీరు, వీధిదీపాలు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని సూచించారు. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివద్ధి చేసే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని తెలిపారు. ముఖ్యంగా అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందించేలా ప్రభుత్వం యంత్రాంగం, ప్రజాప్రతినిధులు కషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మధుబాబు, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్ యాదవ్

జనరల్ న్యూస్

చెక్ డాంలో పడి మహిళ మృతి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని ధర్మపురి పంచాయతీ పరిధిలోని తూర్పుగడ్డ గ్రామంలో నివాసముంటున్న సోముశేఖర్ భార్య శ్యామలమ్మ చెక్‌డాం వద్ద కాళ్లు కడగడానికి వెళ్తే ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడటంతో మృతి చెందింది. ఈమెకు చైతన్య, దివ్య, భవ్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఎస్సై వెంకట నరసింహులు శ్యామలమ్మ తండ్రి శివప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి చేరుకొని మతదేహాన్ని బయటకు తీసి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



మృతిచెందిన శ్యామలమ్మ

వాహనాలు వేలం

ప్రజాశక్తి- గంగవరం: స్థానిక పోలీసుస్టేషన్‌లో అక్రమమద్యం కేసులో సీజైన 16 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో వేలం వేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు నిబంధనలు కట్టుబడి వేలంలో పాల్గొనవచ్చు అని తెలిపారు. వేలంపాటలో పాల్గొనే స్థానిక వలాయాధికారి ఆధ్వర్యంలో డిపాజిట్ కట్టి రసీదు పొంది వేలంలో పాల్గొనాలని తెలిపారు.

ఆపదమిత్రల నియామకం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని వాలంటీర్లలో మెరుగైన సేవలందించిన వారిలో సద్దాం, తీర్థం పటాన్ మొహ్మయాసిన్, లక్కనపల్లి సి.బసవరాజు, చప్పిడిపల్లి ఎం. జగదీష్, బెల్లుపల్లి ఎం.బాలాజీ, బైరెడ్డిపల్లి బి.శ్రీనివాస్ తేజ్‌ను ఆపద మిత్రలుగా నియమించారు. వీరికి 12 రోజుల పాటు వివిధ శాఖల నుంచి శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఆపద మిత్రులుగా మెరుగైన సేవలందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని నూతనంగా నియమించబడిని ఆపద మిత్రలు తెలిపారు. మండలంలోని గ్రామాల్లో ఎక్కడ ఏ ఆపద ఉన్నా 8096467790, 8309127600, 8499802442, 91002 44994, 8096461475, 7093651018 నంబర్లు సంప్రదిస్తే వెంటనే తగిన సాయం అందిస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న ఆపద మిత్రలు

హైస్కూల్ పేరిట భూమి నమోదు చేయండి



ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని ఆళ్లమడుగు జెడ్ హైస్కూల్ సర్వే నెంబర్ 132/-1ఏలో 52 సెంట్లు భూమిని హైస్కూల్ పేరిట ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తహశీల్దార్‌కి సర్పంచ్ కామసాని నవనీతమ్మ, డిగ్రీ కళాశాల డైరెక్టర్ కె. దామోదర్ రెడ్డిలు ఫిర్యాదుచేశారు. అలాగే సర్వే నెంబర్-1 పార్ట్‌లో 4-29 సెంట్లు హైస్కూల్‌కు పట్టా మంజూరు చేయాలని కోరారు. జెడ్పీటీసీ చలంపాళ్యెం సుకుమార్, నాయకులు కె.పద్మనాధరెడ్డి, కె.లోకనాధరెడ్డి, ఎస్.ధనంజయులు రెడ్డి, తదితరులు ఉన్నారు.

నేడు ద్విచక్ర వాహనాలు వేలం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ రెండు ఆటోలు 10 ద్విచక్ర వాహనాలు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గంగవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో నేడు ఉదయం 10గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్సై వెంకట నరసింహులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈవేలంలో పాల్గొనే వారు వెయ్యి రూపాయల అడ్వాన్స్ రుసుము చెల్లించి వేలంపాటలో పాల్గొని పైకం చెల్లించి వాహనాలు స్వాధీన పరుచుకోవచ్చు అని తెలిపారు.

సంక్షిప్త వార్తలు

విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి



ప్రజాశక్తి- పెద్దపంజాణి: పాఠశాలల్లో చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రాథమిక పాఠశాలల టర్ల్ సమన్వయకర్త లోకనాథం అన్నారు. గురువారం భద్రాచలం, బెరపల్లి, లింగాపురం పాఠశాల తరగతులను విద్యాభ్యాస సామర్థ్యాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మధ్య, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సరైనస్థాయిలో సరైన బోధన చెయ్యడం ద్వారా మరింత చురుకుగా ఉపాధ్యాయులు బోధించే అభ్యసనాన్ని గ్రహిస్తారని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మంచి ఆటపాటలతో కత్యాధార బోధన ఎంతో అవసరమని అన్నారు. ఉపాధ్యాయులకు టాయ్‌బేస్డ్ పెడగాజి ఎలా పాఠ్యాంశాలకు అనుసంధానం చేయాలో తెలియజేశారు. ఈపాఠశాలల నివేదికను మండల విద్యాశాఖ అధికారినికి అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి విషయ నిపుణులు హరిప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో అన్నదానం



అన్నదానం చేస్తున్న బాబు నాయుడు రోషిని, రమేష్ దంపతులు

ప్రజాశక్తి- గంగాధర్‌నెల్లూరు: మండలంలోని వీరక నెల్లూరు పంచాయతీ మాజీ వైస్‌సర్పంచ్ గుంటూరు బాబునాయుడు దంపతులు వారి కుమార్తె రోషిని రమేష్ పుట్టినరోజు సందర్భంగా గంగాధర నెల్లూరు అన్నా క్యాంటీన్లో గురువారం కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆ తర్వాత మాజీ సీఎం ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం అన్నదాతలైన టిడిపి నేతల ఇరు కుటుంబాలు కలిసి 200మందికి పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో స్వామిదాస్, వెంకటేష్, దేవసుందరం, శ్రీధర్ యాదవ్, కోదండరెడ్డి, దేవరాజులు, గిరిబాబురెడ్డి, చిట్టిరెడ్డి, వెంకటేష్ యాదవ్, పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో సంఘ మిత్ర

ప్రజాశక్తి-వరదయ్యపాళెం: వరదయ్యపాళెం మండలంలోని వెలుగు సమాఖ్యలో డ్వాక్రా రుణాలను పక్కదారి పట్టించిన చర్చనీయాంశంగా మారింది. డీఆర్‌డీఏ ఉన్నతాధికారులు, బ్యాంకు అధికారుల ఫిర్యాదుతో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం సీఐ శివకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్‌ఐ నాగార్జున్‌రెడ్డి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సంఘమిత్ర యువరాజును అదుపులోకి తీసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టికసు నమోదు చేసి రిమాండుకు తరలించనున్నట్లు సమాచారం. సంఘమిత్ర యువరాజు విచారణలో పలు విషయాలు వెలుగు చూసే అవకాశం ఉందని, నిజానిజాలు బయటపడే వీలుందని స్థానికులు భావిస్తున్నారు.

విమానాశ్రయంలో శ్రీవారి దర్శన టిక్కెట్లు

ప్రజాశక్తి -రేణిగుంట: రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికులకు కరెంటు బుకింగ్‌లో శ్రీవారి దర్శన టిక్కెట్లు అందుబాటులో ఉండేలా శ్రీవాణి ట్రస్టు కౌంటర్ ఏర్పాటు చేసింది. తిరుపతి ఎంపీ గురుమూర్తి చేసిన ప్రయత్నాలు ఫలించాయి. గురువారం టీటీడీ జేఈవో వీరబ్రహ్మం చేతుల మీదుగా కౌంటర్ ప్రారంభించారు. తిరుపతి విమానాశ్రయ అభివద్ధి కమిటీ ఛైర్మన్ గా విమానాశ్రయ అభివద్ధికి శ్రమిస్తున్న ఎంపీ గురుమూర్తి గతంలో ఈ విషయాన్ని టీటీడీ ఛైర్మన్, అధికారుల దష్టికి తీసుకెళ్లారు. శ్రీవాణి ట్రస్టు కరెంటు బుకింగ్ కౌంటర్ విమానాశ్రయంలో ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు అప్పటికప్పుడు దర్శనం చేసుకొనేందుకు టిక్కెట్లు అందుబాటులో ఉంటాయని.. తద్వారా విమానాశ్రయంలో ప్రయాణికుల రద్దీ పెరుగుతుందన్నారు. కౌంటర్ ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఛైర్మన్ సుబ్బారెడ్డి, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి, టీటీడీ ఈవో ధర్మారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. టీటీడీ చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎయిర్‌పోర్ట్ డీజీఎం టెర్మినల్ చంద్రకాంత్, కమర్షియల్ మేనేజర్ అవినాష్ టెర్మినల్ మేనేజర్ మణిదీప్, టీటీడీ ఐటీ విభాగం ఎం సందీప్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్తు పొదుపుపై అవగాహన తప్పనిసరి

ప్రజాశక్తి- గూడూరు రూరల్: దేశవ్యాప్తంగా జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు డిసెంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు జరుగుతున్న సందర్భంగా గూడూరు విద్యుత్‌శాఖ ఇంజినీర్ కార్యాలయంలో విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంజినీర్ ఇస్మాయేల్ మాట్లాడుతూ ఇందన పొదుపు విద్యుత్తు వినియోగదారులు తెలుసుకోవాలన్నారు. భావితరాలకు విద్యుత్ అవసరం ఎంతో ఉపయోగకరంగా ఉండాలంటే ప్రతిఒక్కరూ పొదుపు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏడీ శ్రీనివాసులు ఏవో ఆశాలత, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు కల్లివెట్టు విద్యార్థి ప్రదర్శన

ప్రజాశక్తి- బీఎన్‌కండ్రిగ: స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగిన సైన్స్ ప్రదర్శనలో కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న గణేష్ తయారు చేసిన బ్యాటరీ ప్రయోగం జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రమణయ్య తెలిపారు. పాఠశాల భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడు ప్రసాద్ పర్యవేక్షణలో అందుబాటులో ఉన్న వాడేసిన వ్యర్థాలతో తయారుచేసిన బ్యాటరీ సామాన్య ప్రజలకు ఉపయోగకరమని.. విద్యార్థి సొంత ప్రతిభకు ఉపాధ్యాయులు అభినందించారు.

అభివృద్ధికి సర్పంచుల పాత్రకీలకం

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: పంచాయతీల అభివద్ధిపై సర్పంచులు దష్టి పెట్టాలని.. సర్పంచులదే కీలక పాత్రని ఎంపీపీ మునివేలు అన్నారు. గురువారం గ్రామ పంచాయతీల అభివద్ధి ప్రణాళికపై సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఇందిరమ్మ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యంపై ప్రధానంగా పర్యవేక్షణ ఉండాలని, డ్రైనేజీ కాలువలు, రోడ్ల సమస్య లేకుండా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. మండల పంచాయతీ విస్తరణాధికారి రవికుమార్, ఎంఈవో తిరుమలరాజు, వైస్‌ఎంపీపీలు, అధికారులు పాల్గొన్నారు.

రైతులు ఈ-పంటను నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-బీఎన్‌కండ్రిగ: రైతులందరూ ఈ-పంట నమోదు చేసుకోవాలని ఏవో భారతి తెలిపారు. మండలంలోని రైతులు రైతు భరోసా కేంద్రంలో ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని.. పాసు పుస్తకం, 1-బి నమూనా, ఆధార్, ఫోన్ నంబర్లతో సంప్రదించాలని కోరారు. ప్రకతి వైపరీత్యాలు సమయంలో పంట నష్టపరిహారం, మద్దతు ధరపై పంట కొనుగోలు చేయడంలో అర్హులుగా పరిగణించబడుతారని తెలిపారు.

నేర్చుకున్న పాఠాలను నిత్యజీవితంలో వాడుకోవాలి

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: నేర్చుకున్న పాఠాలను నిత్యజీవితంలో వాడుకోవాలని పుత్తూరు ఉప విద్యాశాఖాధికారి రఘురామయ్య, మండల విద్యాశాఖ అధికారి తిరుమలరాజు పేర్కొన్నారు.. మండల పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ముగింపు సమావేశం జరిగింది. డీవైఈవో మాట్లాడుతూ నిత్యజీవితంలో సమస్యలను వైజ్ఞానిక శాస్త్రంతో సులభంగా పరిష్కరించుకోవాలని తెలిపారు.వైజ్ఞానిక ప్రదర్శనల పోటీల్లో జిల్లాస్థాయికి ఎంపికైన ప్రదర్శనలు చేపట్టిన విద్యార్థులు భాస్కర్, గౌతమ్, జస్వంత్, గౌతంలను అభినందించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు పుష్ప, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సురేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆసియా చదరంగంలో అక్కాచెల్లెళ్ల ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ఆసియా చదరంగంలో ప్రతిభ చూపిన తిరుపతికి చెందిన అక్కాచెల్లెళ్లను మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి గురువారం సన్మానించారు. 16 ఆసియా స్కూల్స్ చదరంగం ఛాంపియన్‌షిప్-2022 చరిత్రలో మొదటసారిగా భారతదేశంలోని తిరుపతికి చెందిన అక్కాచెల్లెళ్లు ప్రత్యేక ఘనత సాధించారు. డిసెంబర్ 3వ తేదీ నుంచి పదో తేదీ వరకు శ్రీలంకలో జరిగిన చదరంగం ఛాంపియన్‌షిప్‌లో మన దేశం తరఫున తిరుపతికి చెందిన త్రిపురాంబిక, శ్రీగురువర్షిణి ప్రాతినిధ్యం వహించారు. అండర్-11 బాలికల విభాగంలో ఛాంపియన్, రాపిడ్ విభాగాల్లో త్రిపురాంబిక రన్నరఫ్‌తో రెండు రజిత పతకాలు సాధించారు. అండర్-7 బాలికల విభాగంలో మూడు స్వర్ణ పతకాలను కైవసం చేసుకుని సత్తా చాటారు. ఇరువురు దేశ కీర్తి ప్రతిష్టలను చాటి జాతీయ జెండాను శ్రీలంక గడ్డపై అక్కాచెల్లెళ్లు రెపరెపలాడించారు. ఈ సందర్భంగా తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం ఉదయం సన్మానించారు. కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్రమౌళేశ్వర రెడ్డి, సూపరింటెండెంట్ రవి, గీతం స్కూల్ కరస్పాండెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏడు గంగమ్మల జాతర

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలో ఏడు గంగమ్మల జాతర పట్టణంలో ఘనంగా జరిగింది. బుధవారం రాత్రి ఏడు గంగమ్మలను పట్టణంలోని ఏడు ప్రాంతాల్లో నిలబెట్టారు. గురువారం భక్తులు ఏడు గంగమ్మలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆలయ వేద పండితులు ఏడు గంగమ్మలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.

జీవో 1235ను అమలు చేయాలి కేవీపీఎస్

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: యర్రావారిపాలెం మండలం నెరబైలు పంచాయతీ చల్లకుంట దళితవాడకు జీవో నెంబర్1235ను వెంటనే అమలు చేసి స్మశానం స్థలం, దారి సమస్య పరిష్కారం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు మునిరామయ్య, జిల్లా కార్యదర్శి దేశాండీ అరుణాచలం సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. దళిత, గిరిజనలందరూ ఆత్మగౌరవంగా బతకడం కోసం జస్టిస్ పున్నయ్య కమిటీ సిఫార్సులు అమలు చేయాలని.. అందులో భాగంగా జీవో నెంబర్ 1235 ను అమలు చేసి ప్రతి దళితవాడుకు రెండు ఎకరాల స్మశాన స్థలం, ప్రత్యేక నిధులతో ప్రహరీ, నీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఇప్పటికైనా ఎర్రావారిపాలెం మండల రెవెన్యూ అధికారులు స్పందించి చల్లకుంట దళితవాడకు ప్రత్యేక స్మశాన స్థలం కేటాయించి దారి సమస్యను పరిష్కరించాలని కోరారు.